క్లుప్తంగా

వలంటీర్ల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న వలంటీర్లు, నాయకులు

బత్తలపల్లి: వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి నాలుగేళ్లు కావడంతో వలంటీర్లు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంగళవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ప్రతి పంచాయతీలో పది మందికి పైగా ఉపాధి పొందుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వలంటీర్లు తరుణ్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, ప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, భానుప్రకాష్‌తో పాటు సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరయ్య, లింగమయ్య, రామచంద్ర, శంకరరెడ్డి, హరినాథ్, కోనారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధిత చిన్నారికి రక్తదానం



రక్తదానం చేసిన యువకులు

బత్తలపల్లి: తలసేమియాతో బాధపడుతూ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న నాలుగు సంవత్సరాల చిన్నారికి హజరత్ ఇమామ్ కాశీం చారిటబుల్ ట్రస్టు సభ్యులు రక్తదానం చేసి ఆదుకున్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ, రమణమ్మ దంపతుల నాలుగు సంవత్సరాల చిన్నారి మంగళవారం మండల కేంద్రంలోని ఆర్డీటీ ఆసుపత్రి ఐసీయులో తలసేమియాతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. చిన్నారికి రక్తం అవసరం కాగా విషయం తెలుసుకున్న బత్తలపల్లికి చెందిన హజరత్ ఇమామే ఖాశీం చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముల్లా నజురుల్లా, ముల్లా కాశీం, బాబావలి, లడ్డు ఉస్మాన్, షేక్షావలి తదితరులు చిన్నారి కోసం రక్తదానం చేశారు. దాతలను చిన్నారి తల్లిదండ్రులతో పాటు ఆర్డీటీ సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థినికి మందులు వేస్తున్న వైద్య సిబ్బంది

తాడిమర్రి: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో కళ్ల కలక సోకిన విద్యార్థులకు మంగళవారం వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. కేజీబీవీలో ఏఎన్ఎం కోమలి, ఆశావర్కర్ ధనమ్మ విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. కంటి సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎంపిక

రామగిరి: మండల కేంద్రంలో మంగళవారం ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఆ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్ ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, కొండప్ప, నాగరత్నమ్మ, బయపురెడ్డి, చంద్రశేఖర్, కార్యదర్శులుగా వేణుగోపాల్, మల్లికార్జున, శేషు, లలిత, ఇర్ఫాన్ అహ్మద్, ఆదిశేషు, ఆడిట్ కమిటీ సభ్యులుగా బాలరాజు, భాస్కర్, నాగభూషణ్ ఎంపిక య్యారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నీ ప్రారంభిస్తున్న బత్తల వెంకటరమణ

గాండ్లపెంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీని వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువకుల మానసిక ఉల్లాసం కోసం టోర్నమెంటు ఎంతో దోహదం చేస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బహావుద్దీన్, బాబా, నాయకులు సిద్ధారెడ్డి, ఫరూక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు ఆర్థికసాయం

తనకల్లు: బొంతలపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 25 వేల ఆర్థికసాయం చేశారు. డాక్టర్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా మండల ఎమ్మార్పీఎస్ నాయకులకు నగదు అందజేయించారు. వైఎస్సార్ సీపీ నాయకులు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, బాహుద్దీన్ తదితరులున్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



కదిరి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



ధర్మవరం: జెండావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి , నాయకులు



పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న దృశ్యం

కదిరి: దేశ 77వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఘనంగా జరిగాయి. కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి మున్సిపల్ కార్యాలయం, వేమన ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వాసుపత్రి, ఉర్దూ హైస్కూల్‌తో పాటు మదరసాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఇక.. పట్టణంలోని కోర్టు ప్రాంగణం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు బ్యాంకులపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్ చైర్మన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి అర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాఘవేంద్ర జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సునీత పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్ఐ మున్వర్‌తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ సత్యనారాయణ పతాకావిష్కరణ గావించారు. ఏఓ శ్రీనివాసరెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి క్రీడా మైదానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తాడిమర్రి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండా ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మీనారాయణ, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి శీనా నాయక్, సచివాలయం 1లో సర్పంచ్ బండారు బాలమ్మ జెండా ఎగుర వేశారు. దాడితోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఉమామహేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు డిద్దేకుంట చిన్న సోమిరెడ్డి పదో తరగతి పరీక్షల్లో 485 ఉత్తమ మార్కులు సాధించిన హర్షవర్ధన్‌రెడ్డికి రూ.5 వేలు, 482 మార్కులు సాధించిన తరణికి రూ.3 వేలు, 479 మార్కులు సాధించిన కార్తీక్‌కు రూ.2 వేలు అందించి ప్రోత్సహించారు. హెచ్‌ఎం అరుణ, ఏపీఓ సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు యర్రగంగు కృష్ణమనాయుడు, బీసాని లింగమ్మ, స్కూల్ కమిటీ చర్మన్ హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కర్రెన్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జనార్దన్ నాయుడు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

పుట్టపర్తి: కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో మంగళవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువు మండలంలోని కేశాపురం పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేసి పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు పైన సాధించిన 12 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు కేశన్న, చెన్నక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నగదు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు నరేంద్రరెడ్డి, ఇందిరమ్మ పాల్గొన్నారు. బుక్కపట్నం మండలంలోని సిద్ధరాంపురంలో పూర్వ విద్యార్థులు రవీందర్‌రెడ్డి, బయారెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చారు. బుక్కపట్నంలో సర్పంచ్ నాగలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టీవీ శ్రీహర్ష వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో హెచ్‌ఎంలు, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు జెండాలను ఆవిష్కరించారు. ఆర్డీటీ ఆసుపత్రిలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ కార్యాలయంలో ఏటీఎల్ రుక్మాంగద జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. వేడుకల్లో వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, ఈఓఆర్డీ దివాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, ఈడిగ క్రిష్టా, కప్పల సుదర్శన్, కుమ్మర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు తమ ఇళ్లపైన జాతీయ జెండాలను ఎగురవేసి, జాతీయ సమైఖ్యతను చాటారు.

తనకల్లు: మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వైవీ కౌసల్య, ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, 30 పడకల ఆసుపత్రిలో కమిటీ సభ్యులు రామ్‌దేశాయ్, వినోద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేసి, విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. కొక్కంటిక్రాస్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు భారీ జాతీయ జెండాతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.

ముదిగుబ్బ: స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పాఠశాలలు, అన్ని ప్రవేటు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి జెండా ఎగురువేశారు.

ధర్మవరం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రమాదేవి జెండాను ఆవిష్కరించారు. మండలంలో ప్రజలకు సేవలు అందించడంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఎంపీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. మల్లేనిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ నరసింములు కుమార్తె హాసిని విదేశి విద్యను అభ్యసించడానికి ఎంపికైన సందర్భంగా ఎంపీపీ ఆధ్వర్యంలో హాసినిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఈఓఆర్డీ మమతాదేవి, ఏఓ నబి, సీనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, నాయకులు గొట్లూరు సంగాలప్ప తదితరులున్నారు.

గాండ్లపెంట: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హమీద్‌బాషా, ఎంపీడీఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఎస్పీహైదర్‌వలీ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రహంతుల్లా, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మధురాంబ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ క్రిష్ణానాయక్, గ్రంథాలయంలో గ్రంథాయాధికారిణి ఫరియాబాను జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించారు. మండలంలోని సచివాలయాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మహేశ్వరమారుతి, బాబాఫక్రుద్దీన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, స్కూల్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ రమణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రకుమార్, డీటీ రవినాయక్, ఎమ్మార్సీలో ఎంఈఓ గోపాల్‌పాయక్, సుబ్బిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ షేక్ ఆసియా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందనం చేశారు. నాగార్జున ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తిమ్మారెడ్డి, కొత్తరంగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, డీటీ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ అంజలి, తహసీల్దార్ షాబుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో సీఐ చిన్నగౌస్, సీడీపీఓ కవితాదేవి, ఎంఈఓ -1 మున్వర్ బాషా, సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు డోలా రామచంద్రా రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ జాఫర్ సాదిక్, ఏఓ ఉదయ్ కుమార్, ఎస్ఎస్ గేట్ ఆస్పత్రిలో డాక్టర్ ఉదయ్‌లు జెండా ఎగురవేశారు.

పుట్టపర్తి అర్బన్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి రాకేష్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భాగ్యరేఖ, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ అశోక్ కుమార్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఎస్ఓ రమేష్‌బాబు, నాయకులు చింతా రమణారెడ్డి, పెడపల్లి సొసైటీలో చైర్‌పర్సన్ ఉషారాణి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సీఈఓ అక్కులప్ప నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎస్. రఫినాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే.శ్రీధర్, స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు(కిష్టారెడ్డి) జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ భక్తి, జాతీయ గీతాలను ఆలపించారు.

కనగానపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ హనుమంతరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక సర్పంచ్‌లు,పేరెంట్స్ కమిటీ చైర్మన్లు జెండా ఎగురవేశారు. గ్రంథాలయం, వ్యవసాయ కార్యాలయం, విద్యుత్ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు వేడుకలు నిర్వహించారు. కనగానపల్లి, తగరకుంట గ్రామాల్లో విద్యార్థులు శాంతి ర్యాలీలు నిర్వహించారు.

దేశభక్తి చాటిన అధికారులు, విద్యార్థులు

ధర్మవరం అర్బన్/ ధర్మవరం : ధర్మవరం పట్టణంలో స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా మంగళవారం మువ్వన్నెల జాతీయ పతాకం రెపరెపలాడింది. స్థానిక కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, న్యాయవాదులు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ తిప్పేనాయక్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజాలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కాకతీయ విద్యానికేతన్ స్కూల్‌లో విద్యార్థులు జాతీయ నృత్యాలతో దేశభక్తిని చాటుకున్నారు. కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి, పాఠశాల వ్యవస్థాపకుడు మేడాపురం రామిరెడ్డి, డైరెక్టర్ శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, తదితరులు పర్యవేక్షించారు. యశోద కాన్సెప్ట్ పాఠశాలలో డైరెక్టర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పీసీఎంఆర్ స్కూల్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ పార్కులో, విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ధర్మవరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నా భూమి నా దేశం' కార్యక్రమం నిర్వహించి రిటైర్డ్ సైనికులు శ్రీనివాసులు, స్వాతంత్ర్య సమరయోధులు కుళ్లాయప్ప, కళాశాలకు సేవచేసిన అక్కమ్మలను ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

- పట్టణంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసం వద్ద మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్ బేగం, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు. పట్టణంలోని కొత్తపేట ఉషోదయ పాఠశాలలో కరస్పాండెంట్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

వాడవాడలా వెల్లివిరిసిన జాతీయ భావం

ప్రశాంతి నిలయం: సత్యసాయి విద్య, వైద్య సంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈశ్వరమ్మ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ గీతాలు ఆలపిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిమ్స్ ప్రశాంతి గ్రాం, సిమ్స్ వైట్‌ఫీల్డ్, సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ పుట్టపర్తి, బృందావన్ క్యాంపస్, సత్యసాయి హయ్యర్ సెకెండరీ స్కూల్, సత్యసాయి జనరల్ ఆసుపత్రిలో జెండా ఆవిష్కరించారు.

- పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి, పుడా కార్యాలయంలో చైర్మన్ లక్ష్మినరసమ్మ ఆవిష్కరించారు. వైస్ చైర్మన్‌లు మాతంగి తిప్పన్న, మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, కమీషనర్ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ల సాయిగీత, లక్ష్మిదేవి, సూర్యా గౌడ్, చెరువు భాస్కర్‌రెడ్డి, పవన్ కుమార్, పరుషురాం నాయక్, కో ఆప్షన్ మెంబర్ రఫీ, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, కోగిర సువర్ణ, ఆదినారాయణరెడ్డి, ఎస్టీడీ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.
- సంస్కృతి విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకోటేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ భావాన్ని చాటుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రత్నాకర్ రాజు



చెన్నేకొత్తపల్లి పోలీసుస్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న పోలీసులు



కనగానపల్లి మండలం తగరకుంటలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ధర్మవరం డిగ్రీ కళాశాలలో మాజీ సైనికులను సన్మానించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు



కదిరి తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న సిబ్బంది

సేవకు మారుపేరు ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరిస్తూ సేవకు మారుపేరుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కీర్తి గడించారని నంద్యాల అనన్య మిత్రబృందం సభ్యులు కొనియాడారు. నంద్యాల పట్టణానికి చెందిన అనన్య మిత్ర బృందం సభ్యులు విశ్రాంత హెచ్‌ఎం వసుమతి, శాంతకుమారి, గంగావతి మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డిని కలిశారు. అనన్య మిత్రబృందం తరఫున చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమం తమకు ఎంతో స్ఫూర్తి నింపిందన్నారు. తమ వంతుగా రూ.15 వేలను చెక్కు రూపంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి విరాళపు చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఉత్తమ సేవా అవార్డులు



శ్రీలతకు ప్రశంసా పత్రం అందిస్తున్న డీఈఓ

కనగానపల్లి: స్థానిక బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ వై. వెంకటేష్, ఎంఈఓ కార్యాలయ మెసెంజర్ రాం నాగేష్ ఉత్తమ సేవా అవార్డులు పొందారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మంత్రి జయరాం చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.



వార్డెన్ వెంకటేష్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి

డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు..

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు డీఈఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎమ్మార్సీలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్ కడప శ్రీలత ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. మంగళవారం పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో డీఈఓ మీనాక్షి ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల హాకీ జట్టుకు ఎంపిక

ధర్మవరం అర్బన్: విద్యుత్ ఉద్యోగుల హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం ఉద్యోగులు ఎంపికైనట్లు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం తెలిపారు. స్థానిక మార్కెట్‌వీధిలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో మంగళవారం ఎంపికైన లైన్‌మెన్‌లు హెచ్.షఫిక్, ఎస్‌కే బాబ్జాన్‌లను అభినందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కదిరి టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. మంగళవారం రాణిపేట స్కూల్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. నాయకులు జనార్ధన్, బాలక్రిష్ణ, తిరుపాలు, నరసింహమూర్తి, సీఐటీయూ జగన్మోహన్, రామ్మోహన్, ఆంజనేయులు, ముస్తక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

అమడగూరు: జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఓడీ చెరువు మండలం వెంకటాపురం గ్రామ చెరువు వద్ద ఏర్పాటు చేసిన అమృత్ సరోవర్ శిలాఫలకం వద్ద మంగళవారం జెండా ఆవిష్కరణకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో దొన్నికోటవారిపల్లికి చెందిన ఉపాధి కూలీ ఆంజనేయులు (32) జెండా కట్టేందుకు ఇనుప కడ్డీని ఏర్పాటు చేస్తుండగా పైనున్న 11 కేవీ విద్యుత్ తీగలను తాకింది. దీంతో షాక్‌కు గురై ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. కడ్డీని పట్టుకున్న మరో కూలీ శంకర్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.విద్యుత్ వైర్ల కింద జెండా దిమ్మెను ఏర్పాటు చేయడంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులకు సబ్సిడీ డ్రిప్ పరికరాల అందజేత

పుట్టపర్తి అర్బన్: మైక్రో ఇరిగేషన్, ఉద్యాన శాఖల ద్వారా సబ్సిడీపై అందజేసే స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలను మంత్రి గుమ్మనూరు జయరాం ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్‌తో రైతులకు అందజేశారు. పోలీసు పరేడ్ మైదానంలో 201 మంది రైతులకు 243 హెక్టార్లకు సరిపడా పరికరాలు అందజేశారు. వీటి విలువ రూ.1.74 కోట్లు కాగా, రైతులకు రూ 1.27 కోట్ల రాయితీతో అందజేసినట్లు మంత్రి చెప్పారు.

చీడపీడలు నివారించుకోండి

పుట్టపర్తి అర్బన్: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ, మొక్కజొన్న పంటల్లో చీడపీడలను సకాలంలో గుర్తించి నివారించుకోవాలని ఏరువాక శాస్త్రవేత్త రామసుబ్బయ్య రైతులకు సూచించారు. మంగళవారం ఆయన పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లిలో ఏడీఏ సనావుల్లా, ఏఓ వెంకట్‌బ్రహ్మం తదితరులతో కలసి పంటలు పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించారు. దీని నివారణకు లీటరు నీటికి 0.4 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న 50 రోజుల పంట సమయంలో ఎకరాకు 50 కిలోల యూరియాను పైపాటుగా వేసుకోవాలన్నారు. కాండంకుళ్లు నివారణకు హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి 2 ఎంఎల్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.